మౌలిక వసతులపై దృష్టి పెట్టండి

- జడ్సీకి వివరించిన బండి రమేష్



జడ్సీ అపూర్వ్ చౌహాన్‌తో సమావేశమైన బండి రమేష్

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలపై బుధవారం జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్‌తో బుధవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్ సమావేశం అయ్యారు. కేపీహెచ్‌బీ 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, మలేషియా టౌన్‌షిప్ పక్కన ఉన్న పార్కులోకి సీనియర్ సిటిజన్స్ వాకింగ్‌కు అనుమతి నిరాకరణ, మూసాపేట్ వై జంక్షన్‌లో నిర్మించాల్సిన ఫ్లైఓవర్, రహదారుల విస్తరణ, కేపీహెచ్‌బీ, ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ల పరిధిలో నిర్మించిన 'మనకూరగాయల' మార్కెట్లు, వీధి దీపాలు, చెరువులు, కుంటల్లో దోమల నివారణ, తాగునీటి సరఫరా గురించి జడ్సీకి విపులంగా వివరించారు. సమస్యల పరిష్కారానికి నిధుల గురించి ఆరా తీశారు. బీఆర్‌ఎస్ పార్టీ నాయకుల కబంధ హస్తాల్లో ఉన్న 'మన కూరగాయల' మార్కెట్లను జీహెచ్‌ఎంసీ స్వాధీనం చేసుకోవాలన్నారు. మౌలిక వసతుల కల్పన గురించి దృష్టిసారించాలని జడ్సీకి విన్నవించినట్లు బండి రమేష్ తెలిపారు.

ఆర్టీసీ సమ్మెకు సిద్ధం కండి

- గేట్ మీటింగ్‌లో రాష్ట్ర జేఏసీ నాయకులు



కూకట్‌పల్లి డిపో గేట్ మీటింగ్‌లో నినాదాలు చేస్తున్న ఆర్టీసీ కార్మికులు

ఫతేనగర్, ఫిబ్రవరి 19(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఆర్టీసీ కార్మికులంతా సమ్మెకు సిద్ధంకావాలని రాష్ట్ర జేఏసీ నాయకులు ఆర్టీసీ కార్మికులకు పిలుపు నిచ్చారు. సమ్మెకోసం జనవరి 27న ఆర్టీసీ ఉన్నతాధికారులకు సమ్మె నోటీసు ఇచ్చిన నేపథ్యంలో బుధవారం కూకట్‌పల్లి డిపో వద్ద గేట్ మీటింగ్ నిర్వహించి కార్మికులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఆర్టీసీ కార్మికులకు సమాన వేతనం, పీఆర్సీ చెల్లింపులు ప్రధాన డిమాండ్లను నెరవేర్చుకునేందుకు ఈ సమ్మె చేపట్టినట్లు జేఏసీ నాయకులు చెప్పారు. సమ్మె నోటీసు ఇచ్చిన 45 రోజుల్లో ప్రభుత్వం తమను చర్చలకు పిలువకపోతే సమ్మెకు దిగడం ఖాయమన్నారు. సమ్మె నోటీసు విషయం తెలుసుకున్న లేబర్ కమిషన్ ఫిబ్రవరి 6న తమను చర్చలకు పిలువగా ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నదని ప్రభుత్వ అధికారులు ఎన్నికలకు రాలేదని గుర్తు చేశారు. మార్చి 7న ఎన్నికలు ముగిసిన అనంతరం ప్రభుత్వం చర్చలకు పిలువక పోతే సమ్మె తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర నాయకులు ఈదురు వెంకన్న, కమలాకర్‌గౌడ్, బాబు, సురేశ్, సారంగి అశోక్, డి. మురళీకృష్ణ, ఐలయ్య రామిరెడ్డి, సాయిబాబ పాల్గొన్నారు.

అక్రమ కట్టడాల కూల్చివేత



కాముని చెరువు బఫర్ జోన్‌లో అధికారులు బుధవారం కూల్చివేసిన అక్రమ నిర్మాణం

అల్లాపూర్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): అటు బాలాజీనగర్ ఇటు అల్లాపూర్ డివిజన్ పరిధిలను తాకే కాముని చెరువు పరిసరాలు, ఎఫ్‌టీఎల్‌లో ఆక్రమణలు, అక్రమ కట్టడాలను అధికారులు బుధవారం కూల్చివేశారు. గతంలో కూడా ఇదే ప్రాంతంలో అక్రమ కట్టడాలంటూ కూల్చివేతలు జరిపినా, ఆక్రమణలు జరిగే దాకా కళ్ల తెరవని అధికారులు తీరా ఇళ్ల, గదుల నిర్మాణం పూర్తయ్యాక హడావుడిగా కూల్చివేతలు జరుపుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ విషయమై ఇరిగేషన్ అధికారి ఏ.ఈ.లక్ష్మీనారాయణను సంప్రదించగా బుధవారం కూల్చివేసిన కట్టడాలు అక్రమమని ఇంటి యజమానులు చూపించిన పత్రాలలోని సర్వే నెంబరు వాస్తవ సర్వే నెంబరుకు భిన్నంగా ఉన్నాయని, బఫర్ జోన్‌తో పాటు నోటరీ భూమి కూడా అని వ్యాఖ్యానించారు. అక్రమ నిర్మాణాలపై కూకట్‌పల్లి తహసీల్దారు స్వామి స్పందిస్తూ, చెరువుల, బఫర్ జోన్ ఆక్రమణలు చేస్తే ఉపేక్షించేది లేదని, మున్ముందు ఇలా చేస్తే చట్ట రీత్యా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

'ఎఫ్టీఎల్‌లోని అక్రమ కట్టడాలను కూల్చి వేయాలి'



కాముని చెరువు కట్టపరిసరాల్లో పర్యటిస్తున్న పులిగొల్ల శ్రీనివాస్ యాదవ్

కాముని చెరువు ఎఫ్‌టీఎల్‌లోని అక్రమ నిర్మాణాలను కూల్చివేయలంటూ ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు విస్మరిస్తున్నారని, తూతూమంత్రంగా కూల్చివేస్తున్నారని బీజేపీ మేడ్చల్ జిల్లాకార్యదర్శి పులిగొల్ల శ్రీనివాస్‌యాదవ్ ఆరోపించారు. కాముని చెరువు కట్టపై శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం సుమారు 1000 గజాలు కబ్జాకు గురైందని, చెరువు ఎఫ్టీఎల్ పరిధిలో అక్రమ కట్టడాలు కూల్చివేయాలని డిమాండ్ చేశారు.



కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-1లోని శివాజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న శేరి సతీష్‌రెడ్డి



శివాజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న యోగేష్ ప్రభు, కొల్లా శంకర్, నాగేంద్రబాబు



కూకట్‌పల్లి కోర్టు ప్రాంగణంలో శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న న్యాయవాదులు

మరాఠా పులిబిడ్డ శివాజీ మహరాజ్

- ఘనంగా ఛత్రపతి జయంతి వేడుకలు
- నివాళులు అర్పించిన నాయకులు, న్యాయవాదులు

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను కేపీహెచ్‌బీ కల్చరల్ వెల్ఫేర్, స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రమ్యగ్రౌండ్ నుంచి కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-1లోని శివాజీ విగ్రహం వరకు సద్భావన యాత్రకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శేరి సతీష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై నివాళులర్పించారు. బీజేపీ ఓటు బ్యాంకు రాజకీయాల కోసం శివాజీని వాడుకోవడం తగదని, శివాజీ అందరివాడు, ఆదర్శపాలకుడు అన్నారు. శివాజీ యువసేన అధ్యక్షులు యోగేష్ ప్రభు నిర్వహించిన కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, ఎన్.నాగేంద్రబాబు హాజరై నివాళులర్పించారు. కూకట్‌పల్లి కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అధ్యక్షులు పి.గోవర్ధన్‌రెడ్డి, నటరాజ్, తాండ్ర రమేష్ కుమార్ గౌడ్, యాదయ్య, ఖలీల్ పాషా, సదాలక్ష్మీ, అర్మనపల్లి ప్రకాష్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, జాకీర్ హుస్సేన్ పాల్గొన్నారు.

దీనబంధు కాలనీలో..

కూకట్‌పల్లి, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): మరాఠాయోధుడు. హిందూ బాంధవుడు ఛత్రపతి శివాజీ పోరాట పటిమను భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని కూకట్‌పల్లి డివిజన్ పార్ట్ ఏ బీజేపీ అధ్యక్షుడు బాలుయాదవ్ అన్నారు. బుధరవారం దీనబంధు కాలనీలోని శివాజీ విగ్రహానికి బీజేపీ శ్రేణులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, శివాజీ జయంతి రోజును సెలవుదినంగా ప్రకటించాలని అందుకోసం 07941055779 నంబర్‌కు మిస్డ్‌కాల్ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు భూపాల్‌రెడ్డి, విశ్వకర్మ, పర్వతాలు, మురళీకృష్ణ, మహిళా అధ్యక్షురాలు కమటం శ్రీలత, సుధాకర్, కిరణ్, రాజు, అయాజ్, జీవన్‌రెడ్డి పాల్గొన్నారు.

మూసాపేటలో...



మూసాపేట శివాజీచౌక్‌లో ఛత్రపతి జయంతి వేడుకలో కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్‌తో బీజేపీ నాయకులు

మూసాపేట డివిజన్‌లో ఆంజనేయనగర్, శివాజీచౌక్‌లో కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ ఆధ్వర్యంలో శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆ తర్వాత ఆయన మాట్లాడుతూ, మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి పోరాడిన వీరుడు.. ఆయన చేసిన పోరాటాల ఫలితమే హిందూ సామ్రాజ్య దివస్‌గా జరుపుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో శివసేన అధ్యక్షుడు సంతోష్‌కుమార్, ఓబీసీ నాయకుడు నర్సింగ్‌రావు, మరాఠీ మండలి అధ్యక్షుడు ఉమాకాంత్, శైలేందర్ పాల్గొన్నారు.

అల్లాపూర్‌లో...

అల్లాపూర్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): మరాఠా సామ్రాజ్య ఛత్రపతి శివాజీ మహరాజ్ 395వ జయంతిఉత్సవాలను అల్లాపూర్ డివిజన్‌లో బుధవారం పలు చోట్ల ఘనంగా జరుపుకున్నారు. వివేకానంగనగర్ కాలనీలోని రోడ్ నెం.9లో శివాజీ చౌక్‌లో బీజేపీ మెడ్చల్ జిల్లా కార్యదర్శి పులిగొల్ల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వడ్డేపల్లి రాజేశ్వర రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో బీజేపి అల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు సిదిర విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి బొంత హరికృష్ణ, అంకిత్ సింగ్, వెంకట రామరెడ్డి, సాయి, మహదేవ్, భాను, కమ్మరి రామకృష్ణ, జిల్లా రవి, ఠాకుర్ లాల్ సింగ్, మోహిత్ సింగ్, నాగరాజు పాల్గొన్నారు.



వినాయకనగర్‌లో శివాజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పిస్తున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

వివేకానంద కూడలిలో..

ఛత్రపతి శివాజీ జయంతిని 'హిందూ వాహిని' కూకట్‌పల్లి బాగ్ కన్వీనర్ సి.హెచ్. శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అల్లాపూర్ డివిజన్ స్వామి వివేకానంద కూడలి వద్ద ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హిందూ సామ్రాజ్య స్థాపకుడు, మరాఠా పులి బిడ్డ శివాజీ మహరాజ్ అని కీర్తించారు. కార్యక్రమానికి బీజేపి కూకట్‌పల్లి ఇన్‌చార్జి మాధవరం కాంతారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి హిందూవాహిని వివేకానందనగర్ కాలనీ ప్రెసిడెంట్ డా.వంశీరెడ్డి, కూకట్‌పల్లి బాగ్ కార్యకర్తలు సంతోష్, సంజయ్, సుఖిల్ పండిత్, నర్సింహ, శివన్న, విజయ్, బీజేపి మోతీనగర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు, సీహెచ్ వెంకటరామిరెడ్డి, నాగరాజ్, నితిష్ పాల్గొన్నారు.

హైదర్‌నగర్..

హైదర్‌నగర్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎన్టీఆర్‌నగర్‌లో సంత్ రవిదాస్ మందిర్ వద్ద నిర్వహించిన ఛత్రపతి శివాజీ జయంతి వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడ్ల రామకృష్ణగౌడ్ పాల్గొని నాయకులతో కలిసి అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శివాజీ చేసిన సేవలను కొనియాడారు.



శివాజీ చిత్రపటానికి పూలమాలలువేసి జై కొడుతున్న వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు, పులిగొల్ల శ్రీనివాస్



స్వామి వివేకానంద కూడలిలో శివాజీ విగ్రహానికి పూలమాల వేస్తున్న మాధవరం కాంతారావు



ఆల్విన్‌కాలనీ ఎన్టీఆర్‌నగర్‌లో శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న రామకృష్ణగౌడ్, నాయకులు

కుటుంబ కలహాలు భరించలేక వ్యక్తి ఆత్మహత్య

చాదర్‌ఘాట్, ఫిబ్రవరి 19(ఆంధ్రజ్యోతి): కలహాలు భరించలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చాదర్‌ఘాట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. చాదర్‌ఘాట్ ఎస్ఐ భరత్ వివరాల ప్రకారం ఓల్డ్ మలకపేట వాహేద్‌నగర్ నివాసి సయ్యద్ ఆజం (43) రోజువారి కూలి. ఇతనికి భార్య, నలుగురు పిల్లలున్నారు. ప్రతిరోజూ ఇంట్లో ఏదో విషయంలో గొడవ జరుగుతూనే ఉంటుంది. ఈ నేపథ్యంలోనే మనస్తాపం చెందిన ఆజం మంగళవారం రాత్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు చాదర్‌ఘాట్ పోలీసులకు సమాచారమివ్వడంతో వారు వచ్చి మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కేసును పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పాలమూరు బిడ్డలకు అండగా ఉంటాం: మంత్రి జూపల్లి

హైదర్‌నగర్, ఫిబ్రవరి19(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ నగరానికి వచ్చిన పాలమూరు బిడ్డలకు అండగా ఉంటానని తెలంగాణ రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, టూరిజం, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కూకట్‌పల్లి ఎల్లమ్మబండ జన్మభూమి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన పట్నంలో 'పాలమూరు బిడ్డలు.. సంక్షేమ సంఘం' కార్యాలయాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమసంఘం సభ్యులు మంత్రికి బోనాలు, బతుకమ్మలతో స్వాగతం పలికారు. భారీ క్రేయిన్‌తో మంత్రిని గజమాలతో సత్కరించారు. అనంతరం మంత్రి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని ముంబయ్, పుణే నగరాలలోనే కాకుండా దేశ విదేశాల్లో అనేక ఆకాశ హర్మ్యాలు నిర్మించిన కూలీలు పాలమూరు కార్మికులేనన్నారు. ఎక్కడ ఉపాధి అవకాశాలు లభిస్తే అక్కడికి వెళ్లి కూలీ పని చేసుకునే జీవించే నిస్వార్థ జీవులు వారన్నారు. నగరంలో పొట్టకూటి కోసం వచ్చి లక్షలాది సంఖ్యలో నివాసం ఉంటున్న పాలమూరు వాసుల కష్ట సుఖాలు, సంక్షేమం కోసం పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక సభ్యులు శ్రీధర్ పంతులు, రవీందర్, సంకి సత్యం, గోపాస్ చంద్రశేఖర్, బంగారి బండి, కుర్మయ్య, రాములు, లోకేష్‌రెడ్డి,ప్రదీప్‌రెడ్డి, గోపాల్, సాయి పాల్గొన్నారు.



వినాయకనగర్ పార్టీ కార్యాలయం వద్ద బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి కేకును కట్ చేస్తున్న కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి



మూసాపేటలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకల్లో మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్‌కుమార్, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్



నేతాజీ పార్కులో మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ శిరీషబాబురావు, బీఆర్‌ఎస్ కోఆర్డినేటర్ సతీష్ అరోరా

ఎమ్మెల్యే మాధవరం జన్మదిన వేడుకలు

కూకట్‌పల్లి, ఫిబ్రవరి 19(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లిని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపిన ఎమ్మెల్యే మాధవరం అభివృద్ధికే కేరాఫ్‌గా మారారని మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్‌కుమార్ అన్నారు. మూసాపేట, మోతీనగర్‌లలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. టీఆర్‌ఎస్వీ అధ్యక్షుడు జిల్లా అక్షయ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు జిల్లా గోపాల్, సఫారిచంద్రశేఖర్, రమేశ్‌యాదవ్, తుకారం, అశోక్,నర్సింగ్‌రావు, బాబురావు, మంగమ్మ, హరిత, సూర్యకళ పాల్గొన్నారు.




కేపీహెచ్‌బీలోని ప్రభుత్వ పాఠశాలలో నోట్‌పుస్తకాలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు



బాలానగర్ అంగన్ వాడీ కేంద్రంలో చిన్నారులకు పండ్లు పంపిణీ చేసిన సుజాతగౌడ్‌తో సుధా స్వాతి, రేణుక, అప్సర

హైదర్‌నగర్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు జన్మదిన వేడుకలు బుధవారం నిర్వహించారు. వివేకానందనగర్‌లోని వెంకటేశ్వరనగర్ కట్టమైసమ్మ దేవాలయంలో గొట్టుముక్కల పెద్దభాస్కరరావు ఆధ్వర్యంలో కార్పొరేటర్ రోజాదేవి, మాజీ కార్పొరేటర్ రంగారావు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వెంకటేశ్వర్‌నగర్ 33బ్లాక్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు.




విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ రోజాదేవి.

కేపీహెచ్‌బీ మూడోఫేజ్‌లో...

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదిన వేడుకలను బుధవారం కేపీహెచ్‌బీ, బాలాజీనగర్ డివిజన్ల పరిధిలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. కేపీహెచ్‌బీ మూడోఫేజ్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జీఎల్‌ఎన్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌పుస్తకాలను కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు పంపిణీ చేశారు. నేతాజీపార్కులో మొక్కలు నాటడం, పేదలకు అన్నసమారాధనను జాన్ మోజెష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా కార్పొరేటర్ శిరీష బాబురావు, బీఆర్‌ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా పాల్గొన్నారు. అంతకు ముందు ఆయా ప్రాంతాల్లో కార్పొరేటర్లు పార్టీ కార్యాలయాల్లో కేక్‌కట్ చేశారు. సేవా కార్యక్రమాలకు ముందుకు వచ్చిన నాయకులను కార్పొరేటర్లు అభినందించారు.

బాలానగర్/ఫతేనగర్/ఓల్డుబోయినపల్లి, ఫిబ్రవరి 19(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కృష్ణారావు పుట్టిన రోజు వేడుకలను నేతలు ఘనంగా నిర్వహించారు. ఓల్డుబోయినపల్లి డివిజన్‌లో కార్పొరేటర్ ముద్దం నర్సింహ్మయాదవ్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ నాయకులతో కలిసి కేకు కట్ చేసి మహిళలకు చీరెలను పంపిణీ చేశారు.



మహాకుంభమేళాలో కుటుంబ సమేతంగా పుణ్యస్నానాలు ఆచరిస్తున్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

మహాకుంభమేళాలో ఎమ్మెల్యే మాధవరం

కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 19(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే మాధవరం పుట్టినరోజు సందర్భంగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళా సందర్శించారు. యము న సరస్వతి సంగమం పుణ్య నదులలో కుటుంబ సమేతంగా స్నానమాచరించి, ఆలయాల్లో పూజలు చేశారు. సాధువుల ఆశీర్వాదాలు తీసుకున్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి) : కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.13, వంకాయ రూ.18, బెండకాయ రూ.45, పచ్చి మిర్చి రూ.35, బజ్జి మిర్చి రూ.20, కాకరకాయ రూ.35, బీరకాయ రూ.35, క్యాబేజీ రూ.10, బీన్స్ రూ.40, క్యారెట్ రూ.21, గోబి పువ్వు రూ.18, దొండకాయ రూ.45, చిక్కుడు కాయ రూ.35, గోరు చిక్కుడు రూ.35, బీట్‌రూట్ రూ.23, క్యాప్సికం రూ.35, ఆలుగడ్డ రూ.21, కీర రూ.18, దోసకాయ రూ.26, సొరకాయ రూ.15, పొట్లకాయ రూ.15, కంద రూ.65, ఉల్లిపొరక రూ.43, ఉల్లిగడ్డ రూ.35, మామిడి కాయ రూ.15-20, అరటికాయ రూ.8-10, చామగడ్డ రూ.23, ముల్లంగి రూ.4-5, చిలగడ దుంప రూ.30, గుమ్మడికాయ రూ.30, నిమ్మకాయలు రూ.40-50, మునగ కాయలు రూ.8-10, పచ్చిబఠాణి రూ.25, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండుమిర్చి రూ.160, అల్లం రూ.80, వెల్లుల్లి రూ.200, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.80, కరివేపాకు రూ.100, పర్వల్ రూ.55, పల్లికాయ రూ.50, లోబా రూ.25, ఆ కాకరకాయ రూ.60. పైన పేర్కొన్న ధరలు ఈరోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): టీజీఎస్‌పీడీసీఎల్ వసంతనగర్, బాలాజీనగర్ సెక్షన్ల పరిధిలో సమ్మర్ యాక్షన్ పనుల్లో భాగంగా మంగళవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏఈలు వాణి, భీమాలింగప్ప వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. ఉదయం 10.30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు భగత్‌సింగ్‌నగర్, సర్దార్ పటేల్‌నగర్, ఆరోఫేజ్, సర్దార్‌నగర్, రాజీవ్‌గాంధీ నగర్, జెవెన్ హైట్స్ అపార్ట్‌మెంట్ పరిసర ప్రాంతాల్లో కరెంట్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

అల్లాపూర్‌లో...

అల్లాపూర్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండనుందని ఆ శాఖ అధికారి ఏ.ఈ. రాకేష్ కుమార్ గౌడ్ తెలిపారు. వేసవి కాలం దృష్ట్యా ప్రణాళికా పనుల కారణంగా 11 కే.వీ. వివేకానందనగర్ ఫీడర్స్. 11 కేవి ఎస్‌ఐఏఎస్‌ఎస్. పరిధిలోని రైల్వే ట్రాక్ పరిసరాలు, బావర్చి హోటల్ లేన్, వివేకానందనగర్ కమ్యూనిటీ హాలు, రోడ్ నెం.5 నుంచి రోడ్ నెం9 వరకు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుంది.

కానిస్టేబుల్‌పై హత్యాయత్నం కేసులో ఇద్దరికి జైలుశిక్ష

పంజాగుట్ట, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో ఉన్న పోలీస్ కానిస్టేబుల్‌పై హత్యాయత్నంకు పాల్పడిన ఘటనలో ఇద్దరు మహిళలకు మూడు సంవత్సరాల జైలు శిక్ష,వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ న్యాయస్థానం బుధవారం తీర్పునిచ్చింది. పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్ శోభన్ తెలిపిన వివరాల మేరకు.. 2017లో కానిస్టేబుల్ కిషోర్ పంజాగుట్ట పీఎస్‌లో విధులు నిర్వహిస్తున్న సమయంలో రాజేంద్రనగర్ అక్బర్ కాలనీకి చెందిన పర్వీన్ బేగం, షాహీన్ బేగం అతనిపై హత్యాయత్నంకు పాల్పడ్డారు. కానిస్టేబుల్ కిషోర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేశారు. నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ఈ మేరకు తీర్పు వెలువరించారు.

THE EENADU CO-OPERATIVE URBAN BANK LIMITED
Head Office: 2-57/4/EBANK, AK Plaza, 1st Floor, Chandanagar, Hyderabad-500 050

NOTICE

The Bank has made several efforts, including personal contact and courier services to update the KYC (Know Your Customer) details of its shareholders. However, many share holders are yet to furnish/update the full KYC details.

In view of the above, the Board of Directors, in its meeting held on 12.02.2025, has resolved to issue public notice informing all shareholders that the KYC details must be updated within the next 15 days, failing which their names will be placed before the General Body Meeting for removal from the list of shareholders.

The names of the shareholders whose KYC details are not fully updated/furnished, as per the bank's records, are placed on the Bank's website at www.eenadubankltd.com.

Shareholders are requested to update their KYC details by contacting the General Manager (Administration) at the Bank's Head Office or via the following phone numbers:
Phone Nos: 9100914878/8897487714

Date: 19.02.2025 Sd/ MANAGING DIRECTOR

ఆంధ్రజ్యోతి | ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి | హరిబాబు : 99854 11086



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

సైబర్ క్రైమ్ బాధితులకు అండగా నిలవడం అభినందనీయం : ఎమ్మెల్యే

హైదర్‌నగర్, ఫిబ్రవరి19 (ఆంధ్రజ్యోతి): హెచ్‌ఎఫ్‌సీవీ ఫౌండేషన్ సైబర్ క్రైమ్ బాధితులకు అండగా నిలవడం అభినందనీయమని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. బుధవారం కేపీహెచ్‌బీ బస్టాప్ సమీపంలోని పీఎస్ఆర్ ఎంపైర్‌లో జరిగిన హెల్ప్ ఫర్ సైబర్ విక్టిమ్స్ ఫౌండేషన్ తృతీయ వార్షికోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హెచ్‌ఎఫ్‌సీవీ ఫౌండేషన్‌ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, వివిధరకాలుగా సైబర్ క్రైం నేరాలకి గురైన బాధితుల సమస్యలను పరిష్కరించడం, ఎందరో జీవితాలకు భరోసా, ధైర్యాన్ని ఇవ్వడం అభినందనీయమన్నారు. అనంతరం బాలానగర్ జోన్ ఏసీపీ హన్మంత్‌రావు మాట్లాడుతూ, మూడు సంవత్సరాలుగా సైబర్ క్రైమ్ బాధితులకు సేవలు అందించడం అభినందనీయమని కొనియాడారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. హెచ్‌ఎఫ్‌సీవీ ఫౌండేషన్ వ్యవస్థాకుడు పులి అరవింద్‌కుమార్ మాట్లాడుతూ, 2022 ఫిబ్రవరి 19న ప్రారంభమైన తమ సంస్థ మూడవ వార్షికోత్సవం చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. మా సంస్థ ఎల్లవేళలా సైబర్‌క్రైమ్ బాధితులకు అండగా నిలుస్తుందని, తమ సేవలు మునుముందు మరింత విస్తరిస్తామన్నారు. కార్యక్రమంలో జగద్గిరిగుట్ట ఇన్‌స్పెక్టర్ నర్సింహా, జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్ మల్లేష్, ఎస్సైలు శంకర్, రవికిరణ్, అబ్దుల్, అడ్వకేట్ శ్వేత పాల్గొన్నారు.



రోడ్డుకు ఇరువైపులా చిరు వ్యాపారాలతో కుచించుకుపోయిన రోడ్డు

రోడ్డు ఆక్రమణపై చర్యలు తీసుకోవాలి

గచ్చిబౌలి, ఫిబ్రవరి19 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్‌లోని జిల్లా ఆస్పత్రి రోడ్డు ఆక్రమణలకు గురవుతుందని, చిరు వ్యాపారులు రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు చేయడంతో ఆస్పత్రికి వచ్చే వారికి ఇబ్బందులు తలెత్తున్నాయి. నిత్యం రద్దీగా ఉండే 30 అడుగుల రోడ్డులో ఓ వైపు చిరు వ్యాపారులు, మరోవైపు వాహనాల పార్కింగ్‌తో రాకపోకలకు ఇబ్బంది కరంగా మారిందని, ఆస్పత్రికి వచ్చే రోగుల సహాయకులు తీవ్ర అవస్థలు పడుతున్నారని స్థానికులు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. దీంతో పలుమార్లు స్థానికులు జీహెచ్‌ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఈ మధ్యకాలంలో మరికొంత మంది వ్యాపారులు రోడ్డుపైనే విక్రయాలు చేస్తున్నారని వాపోయారు.

గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తుల మృతదేహాలు లభ్యం

మియాపూర్, ఫిబ్రవరి19 (ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మియాపూర్ మెట్రో పిల్లర్ నెంబర్- 638వద్ద ఓ వ్యక్తి పడిఉన్నాడని స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించగా ఎటువంటి ఆధారాలు లభించలేదు. ఈ మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

● మరోసంఘటనలో హఫీజ్‌పేట ఆదిత్యనగర్ హోటల్ జేషన్ వద్ద షెల్టర్స్‌లో మధ్యలో ఓ వ్యక్తి చనిపోయిఉన్నాడని పోలీసులకు స్థానికులు సమాచారం అందించారు. కాగా వారు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించగా మృతదేహం కుళ్లిన స్థితిలో ఉంది. స్థానికంగా విచారణ చేపట్టినా ఎటువంటి ఆధారాలు లభించలేదు. మృతుడి వయస్సు సుమారు 30నుంచి 35మధ్య ఉంటుందని, మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌లో వాహనాల వేలం

చందానగర్, ఫిబ్రవరి19 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌లో బుధవారం వేలం పాట నిర్వహించారు. అక్రమ మద్యం తరలించే సమయంలో పోలీసులకు పట్టుబడిన వాహనాలను వేలం పాట వేశారు. వేలంపాటలో 13 వివిధ రకాల ద్విచక్రవాహనాలను వేలం వేయగా రూ.లక్ష 74 వేలు వచ్చాయని ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్‌గౌడ్ తెలిపారు.

పాలమూరు బిడ్డలకు అండగా ఉంటాం

● మంత్రి జూపల్లి కృష్ణారావు

హైదర్‌నగర్, ఫిబ్రవరి19(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ నగరానికి వచ్చిన పాలమూరు బిడ్డలకు అండగా ఉంటానని తెలంగాణ రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, టూరిజం, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కూకట్‌పల్లి ఎల్లమ్మబండ జన్మభూమి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన పట్నంలో 'పాలమూరు బిడ్డలు.. సంక్షేమ సంఘం' కార్యాలయాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమసంఘం సభ్యులు మంత్రికి బోనాలు, బతుకమ్మలతో స్వాగతం పలికారు. భారీ క్రేయిన్‌తో మంత్రిని గజమాలతో సత్కరించారు. అనంతరం మంత్రి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని ముంబయ్, పుణే నగరాలలోనే కాకుండా దేశ విదేశాల్లో అనేక ఆకాశ హర్మ్యాలు నిర్మించిన కూలీలు పాలమూరు కార్మికులేనన్నారు. ఎక్కడ ఉపాధి అవకాశాలు లభిస్తే అక్కడికి వెళ్లి కూలీ పని చేసుకునే జీవించే నిస్వార్థ జీవులు వారన్నారు. నగరంలో పొట్టకూటి కోసం వచ్చి లక్షలాది సంఖ్యలో నివాసం ఉంటున్న పాలమూరు వాసుల కష్ట సుఖాలు, సంక్షేమం కోసం పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమసంఘం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక సభ్యులు శ్రీధర్ పంతులు, రవీందర్, సంకి సత్యం, గోపాస్ చంద్రశేఖర్, బంగారి బండి, కుర్మయ్య, రాములు, లోకేష్‌రెడ్డి,ప్రదీప్‌రెడ్డి, గోపాల్, సాయి పాల్గొన్నారు.

మౌలిక వసతులపై దృష్టి పెట్టండి

● జడ్సీకి వివరించిన బండి రమేష్



జడ్సీ అపూర్వ్ చౌహాన్‌తో సమావేశమైన బండి రమేష్

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి) : కూకట్‌పల్లి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలపై బుధవారం జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్‌తో బుధవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్ సమావేశం అయ్యారు. కేపీహెచ్‌బీ 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, మలేషియా టౌన్‌షిప్ పక్కన ఉన్న పార్కులోకి సీనియర్ సిటిజన్స్ వాకింగ్‌కు అనుమతి నిరాకరణ, మూసాపేట్ వై జంక్షన్‌లో నిర్మించాల్సిన ఫ్లైఓవర్, రహదారుల విస్తరణ, కేపీహెచ్‌బీ, ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ల పరిధిలో నిర్మించిన 'మనకూరగాయల' మార్కెట్లు, వీధి దీపాలు, చెరువులు, కుంటల్లో దోమల నివారణ, తాగునీటి సరఫరా గురించి జడ్సీకి విపులంగా వివరించారు. సమస్యల పరిష్కారానికి నిధుల గురించి ఆరా తీశారు. బీఆర్‌ఎస్ పార్టీ నాయకుల కబంధ హస్తాల్లో ఉన్న 'మన కూరగాయల' మార్కెట్లను జీహెచ్‌ఎంసీ స్వాధీనం చేసుకోవాలన్నారు. మౌలిక వసతుల కల్పన గురించి దృష్టిసారించాలని జడ్సీకి విన్నవించినట్లు బండి రమేష్ తెలిపారు.

ఛత్రపతి చూపిన మార్గంలో నడవాలి

● శివాజీ జయంతి పురస్కరించుకొని ఘన నివాళులు అర్పించిన నాయకులు, యువకులు



వివేకానందనగర్‌లో శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న బీజేపీ నాయకులు

చందానగర్, ఫిబ్రవరి19 (ఆంధ్రజ్యోతి): ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని బుధవారం చందానగర్, శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బైక్‌ర్యాలీలు చేసి అన్నదానం కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. శేరిలింగంపల్లి డివిజన్ రాజీవ్ గృహకల్పలో శివాజీ జయంతి వేడుకను ప్రధాన కూడలిలో యువకులు శివాజీ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అన్నదానం కార్యక్రమంలో పలు కాలనీల వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బీజేపీ సీనియర్ నాయకుడు నీలకంఠారెడ్డి మాట్లాడుతూ, భారత దేశ సంస్కృతి, సంప్రదాయలను, దేశభక్తిని ప్రపంచదేశాలకు చాటిచెప్పిన గొప్ప నాయకుడు శివాజీ అన్నారు. ఈ దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో యువత ప్రయాణించినప్పుడే మనం అర్పించే నిజమైన నివాళులు అన్నారు.



రాజీవ్‌గృహకల్పలో నివాళులు అర్పిస్తున్న యువకులు

ఇంజనీరింగ్ ఎన్‌క్లేవ్‌లో... ఇంజనీరింగ్ ఎన్‌క్లేవ్‌లో శివాజీ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. పలువురు కాలనీవాసులు శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశానికి శివాజీ చేసిన సేవలను గుర్తుచేసుకొని ఆయన చూపిన మార్గంలో యువత నడవాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు అన్నారు.



ఇంజనీరింగ్ ఎన్‌క్లేవ్‌లో శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న నాయకులు

మియాపూర్‌లో శోభాయాత్ర

మియాపూర్, ఫిబ్రవరి19(ఆంధ్రజ్యోతి): శివాజీ జయంతిని పురస్కరించుకుని మియాపూర్ శివాలయం దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ శోభాయాత్రకు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ జగదీశ్వర్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. మియాపూర్ శివాలయం నుంచి తారానగర్ తుల్జాభవానీ ఆలయం వరకు సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శివాజీ మహరాజ్ భారతీయుల సంరక్షణకి అనేక యుద్ధాలు చేసిన మహావీరుడు బడుగు బలహీన వర్గాల శ్రేయస్సుకు ఎన్నో పోరాటాలు చేశారని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు నాగేశ్వర్ గౌడ్, మల్లేశ్, నల్ల సంజీవరెడ్డి, వీరేందర్‌గౌడ్, మన్నేపల్లి సాంబశివరావు, రామచందర్‌గౌడ్, రవికమార్, రాంబాబు, నవీన్ పాల్గొన్నారు.

వివేకానందనగర్‌లో..

హైదర్‌నగర్, ఫిబ్రవరి19 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్ బీజేపీ కార్యాలయంలో ఛత్రపతి శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానందనగర్ డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ ఎస్.వంశీరెడ్డి ఆధ్వర్యంలో ఆయన శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు గోపాల్‌రావు, భాస్కర్‌రెడ్డి, వేణు, రేణుక, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

చెరువులను ఆహ్లాదకరంగా మారుస్తాం





చెరువులను పరిశీలిస్తున్న జడ్సీ ఉపేందర్‌రెడ్డి, హెచ్‌ఎండీఏ, జీహెచ్‌ఎంసీ అధికారులు

జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి

గచ్చిబౌలి, ఫిబ్రవరి19 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి జోన్ పరిధిలో అన్ని సర్కిళ్లలోని చెరువులను పూర్తిస్థాయిలో సుందరీకరించి పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్ది ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి మల్కం చెరువు తరహాలో గంగారం పెద్దచెరువు, మియాపూర్ పటేల్ చెరువును ముందుగా సుందరీకరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఈ రెండు చెరువులను అభివృద్ధి పరిచి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. బుధవారం హెచ్‌ఎండీఏ, జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి శేరిలింగంపల్లి, చందానగర్ సర్కిల్ పరిధిలో చెరువులను పరిశీలించారు. మియాపూర్ పటేల్‌చెరువు, గంగారం పెద్దచెరువును సుందరీకరించేందుకు అధికారుల బృందం పరిశీలించారు. అనంతరం హెచ్‌ఎండీఏ నిధులతో చెరువుల అభివృద్ధి సుందరీకరణ పనులు ప్రారంభిస్తామన్నారు. చెరువులను పరిశీలించి పటిష్ఠంగా ల్యాన్, చెరువుకట్ట బలోపేతం, విద్యుత్ దీపాలు, చిన్నారులకు ఆట పరికరాలు ఏర్పాటు చేస్తామన్నారు. పచ్చదనం, ఆహ్లాదం అందించేలా చెరువుల సుందరీకరణ చేస్తామన్నారు. చెరువులన్నింటిని ఈ తరహాలో తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తామన్నారు. చెరువుల ఆక్రమణకు గురికాకుండా విజిలెన్స్ అధికారులు నిత్యం పర్యవేక్షిస్తుంటారని, నిర్మాణ వ్యర్థాలు చెరువులు, కుంటలో వేయకుండా చర్యలు తీసుకుంటామన్నారు. చందానగర్ డీసీ మోహన్ రెడ్డి, డీఈ నళిని, హెచ్‌ఎండీఏ అధికారులు పాల్గొన్నారు.

దుర్గంచెరువును పరిశీలించిన అధికారులు

శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని మాదాపూర్ దుర్గం చెరువును హెచ్‌ఎండీఏ, జీహెచ్‌ఎంసీ అధికారులు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువులోకి మురుగునీరు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలపై అధికారులతో జడ్సీ ఉపేందర్‌రెడ్డి సమీక్షించారు. మురుగునీరు కిందకు వెళ్లేలా పైపులైన్లు వేసి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. చెరువుల పరిసరాల్లో ఉండే కాలనీల నుంచి వచ్చే మురుగు చెరువులో కలవకుండా పైపులైను వేసుకుని చెరువు కిందకు వెళ్లే విధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎండీఏ సీఈ రవీందర్‌రెడ్డి, డిప్యూటీ ఇంజనీర్ శివకుమార్‌రెడ్డి, ఈఈ నళిని, ఏఈ పావని, ఉపకమిషనర్ ముకుందారెడ్డి, ఈఈ మల్లికార్జున్, ఏఎంహెచ్‌ఓ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంటమాలజీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



కూకట్‌పల్లి డిపో గేట్ మీటింగ్‌లో నినాదాలు చేస్తున్న ఆర్టీసీ కార్మికులు

ఆర్టీసీ సమ్మెకు సిద్ధం కండి

గేట్ మీటింగ్‌లో రాష్ట్ర జేఏసీ నాయకులు

ఫతేనగర్, ఫిబ్రవరి 19(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఆర్టీసీ కార్మికులంతా సమ్మెకు సిద్ధంకావాలని రాష్ట్ర జేఏసీ నాయకులు ఆర్టీసీ కార్మికులకు పిలుపు నిచ్చారు. సమ్మెకోసం జనవరి 27న ఆర్టీసీ ఉన్నతాధికారులకు సమ్మె నోటీసు ఇచ్చిన నేపథ్యంలో బుధవారం కూకట్‌పల్లి డిపో వద్ద గేట్ మీటింగ్ నిర్వహించి కార్మికులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఆర్టీసీ కార్మికులకు సమాన వేతనం, పీఆర్‌సీ చెల్లింపులు ప్రధాన డిమాండ్లను నెరవేర్చుకునేందుకు ఈ సమ్మె చేపట్టినట్లు జేఏసీ నాయకులు చెప్పారు. సమ్మె నోటీసు ఇచ్చిన 45 రోజుల్లో ప్రభుత్వం తమను చర్చలకు పిలువకపోతే సమ్మెకు దిగడం ఖాయమన్నారు. సమ్మె నోటీసు విషయం తెలుసుకున్న లేబర్ కమిషన్ ఫిబ్రవరి 6న తమను చర్చలకు పిలువగా ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నదని ప్రభుత్వ అధికారులు ఎన్నికలకు రాలేదని గుర్తు చేశారు. మార్చి 7న ఎన్నికలు ముగిసిన అనంతరం ప్రభుత్వం చర్చలకు పిలువక పోతే సమ్మె తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హైదర్‌నగర్, ఫిబ్రవరి19 (ఆంధ్రజ్యోతి): జన్మభూమి 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా గురువారం ఉదయం 10నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. జైశంకర్‌నగర్, ఎల్లమ్మబండ, జన్మభూమికాలనీ, శివమ్మకాలనీ, మరియ్మకాలనీ, గుడ్‌విల్ హోటల్ సమీపంలో విద్యుత్ సరఫరా ఉండదు.

విద్యార్థులకు బహుమతులు అందజేత



మల్లయ్యను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

జీడిమెట్ల, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి) : జగద్గిరిగుట్టలోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఉచితంగా చేతి రాత శిక్షణను గతవారం రోజులుగా చేతిరాత నిపుణులు వంపు మల్లయ్య నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చేతిరాత పోటీలను నిర్వహించారు. ప్రతిభ చాటిన అంశుకుమారికి ప్రథమ బహుమతి, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రీతిరిజ్వాన్‌కు బహుమతులను అందజేశారు.

కానిస్టేబుల్‌పై హత్యాయత్నం కేసులో ఇద్దరికి జైలుశిక్ష

పంజాగుట్ట, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో ఉన్న పోలీస్ కానిస్టేబుల్‌పై హత్యాయత్నంకు పాల్పడిన ఘటనలో ఇద్దరు మహిళలకు మూడు సంవత్సరాల జైలు శిక్ష, వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ న్యాయస్థానం బుధవారం తీర్పునిచ్చింది. పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్ శోభన్ తెలిపిన వివరాల మేరకు.. 2017లో కానిస్టేబుల్ కిషోర్ పంజాగుట్ట పీఎస్‌లో విధులు నిర్వహిస్తున్న సమయంలో రాజేంద్రనగర్ అక్బర్ కాలనీకి చెందిన పర్వీన్ బేగం, షాహీన్ బేగం అతనిపై హత్యాయత్నంకు పాల్పడ్డారు. కానిస్టేబుల్ కిషోర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేశారు. నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ఈ మేరకు తీర్పు వెలువరించారు.

కుటుంబ కలహాలు భరించలేక

వ్యక్తి ఆత్మహత్య



ఉరివేసుకున్న సయ్యద్ ఆజం

చాదర్‌ఘాట్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): కలహాలు భరించలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చాదర్‌ఘాట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. చాదర్‌ఘాట్ ఎస్ఐ భరత్ తెలిపిన వివరాల ప్రకారం ఓల్డ్‌మలక్‌పేట వాహేద్‌నగర్ నివాసి సయ్యద్ ఆజం (43) రోజువారి కూలి. ఇతనికి భార్య, నలుగురు పిల్లలున్నారు. ప్రతి రోజూ ఇంట్లో ఏదో విషయంలో గొడవ జరుగుతూనే ఉంటుంది. ఈ నేపథ్యంలోనే మనస్తాపం చెందిన ఆజం మంగళవారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. చాదర్‌ఘాట్ పోలీసులు వచ్చి మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చెరువు అలుగు పరిశీలన



చెరువు అలుగును పరిశీలిస్తున్న ఇరిగేషన్ డీఈఈ, ఏఈఈ, గ్రామస్థులు

దుండిగల్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి) : దుండిగల్ గ్రామంలో చిన్న దామెర చెరువును ఇరిగేషన్ డిప్యూటీ ఇంజనీర్ ఉదయభాస్కర్, అసిస్టెంట్ ఇంజనీర్ స్వప్న బుధవారం గ్రామస్థులతో కలిసి అలుగును పరిశీలించారు. చెరువులో డ్రైనేజీ మురుగు నీరు కలుస్తోందని, దీనివల్ల చెరువులో చేపలు చనిపోయే ప్రమాదం ఉండటంతో చెరువు అలుగును తొలగించి నీరు వెళ్లేవిధంగా చేశారు. ఈ విషయాన్ని స్థానికుల ద్వారా తెలుసుకున్న ఇరిగేషన్ అధికారులు చెరువును సందర్శించి, ముదిరాజ్ సంఘ సభ్యులను కూడా పిలిపించి, చెరువు అలుగు తీయడం పద్ధతి కాదని, మరోసారి ఇలాంటి చర్యలు చేపట్టవద్దని సూచించారు. చెరువులోకి డ్రైనేజీ నీరు రాకుండా ఏర్పాటు చేయడానికి సంబంధించిన ప్రతిపాదనను ఉన్నతాధికారులకు పంపించి, మురుగు నీరు రాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. చెరువును సందర్శించిన సమయంలో మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు కావలి గణేష్, మాజీ కౌన్సిలర్ గోపాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ బండారు మహేష్, మాజీ వార్డు సభ్యులు పిట్టల సత్యనారాయణ, ఇరిగేషన్ సిబ్బంది ఉన్నారు.



THE EENADU CO-OPERATIVE URBAN BANK LIMITED
Head Office: 2-57/4/EBANK, AK Plaza, 1st Floor, Chandanagar, Hyderabad-500 050

NOTICE

The Bank has made several efforts, including personal contact and courier services to update the KYC (Know Your Customer) details of its shareholders. However, many share holders are yet to furnish/update the full KYC details.

In view of the above, the Board of Directors, in its meeting held on 12.02.2025, has resolved to issue public notice informing all shareholders that the KYC details must be updated within the next 15 days, failing which their names will be placed before the General Body Meeting for removal from the list of shareholders.

The names of the shareholders whose KYC details are not fully updated/furnished, as per the bank's records, are placed on the Bank's website at www.eenadubankltd.com.

Shareholders are requested to update their KYC details by contacting the General Manager (Administration) at the Bank's Head Office or via the following phone numbers:
Phone Nos: 9100914878/8897487714

Date: 19.02.2025 — Sd/ MANAGING DIRECTOR



ఆంధ్రజ్యోతి | ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్ఠిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి | హరిబాబు : 99854 11086



కొంపల్లి మున్సిపాలిటీలో శివాజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



మహాదేవపురం చౌరస్తాలో ఛత్రపతి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న శ్రీశైలంగౌడ్



రాఘవేంద్రకాలనీ చౌరస్తాలోని ఛత్రపతి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీజేపీ మేడ్చల్ జిల్లా అర్బన్ కార్యదర్శి భరత్‌సింహారెడ్డి

ఛత్రపతి శివాజీకి ఘన నివాళి

పేట్‌బషీరాబాద్, గాజులరామారం, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ కార్పొరేషన్, దుండిగల్, కొంపెల్లి మున్సిపల్, కుత్బుల్లాపూర్, గాజులరామారం, జంట సర్కిళ్ల పరిధి పలు ప్రాంతాల్లో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొని మాట్లాడుతూ తాను నమ్మిన ధర్మాన్ని పాటిస్తూనే, ఇతర మతాల లౌకికతత్వాన్ని చాటిచెప్పిన వ్యక్తి శివాజీ అని కొనియాడారు. అనంతరం పలువురు యూత్ సభ్యులు సేవా కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించారు.



ప్రగతినగర్‌లో భజరంగదళ్ ప్రకండ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం



శివాజీ విగ్రహానికి పూలమాల వేసి, ర్యాలీ నిర్వహించిన సుభాష్‌నగర్ డివిజన్ అధ్యక్షులు ఎస్ విజయేందర్‌రెడ్డి



కొంపల్లి మున్సిపల్‌లోని శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మేడ్చల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి



చిన్నారులకు మెడల్స్ అందజేస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కరాటేతో మనోధైర్యం పెరుగుతుంది

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి) : కరాటేతో శరీర దారుఢ్యంతో పాటు మనోధైర్యం పెరుగుతుందని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. బ్రిలియంట్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకులు దేవేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో నగరంలోని బంజారాహిల్స్ బిర్లా ప్లానిటోరియంలో ఇటీవల ఇంటర్నేషనల్ రైజింగ్ స్టార్ 2025 మార్షల్‌ఆర్ట్స్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో 4 వందల మంది చిన్నారులు పాల్గొన్నారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ వాజ్‌పాయినగర్‌కు చెందిన కట్ట తేజశ్రీ, ఖుషిశర్మలు ప్రతిభ కనబరిచి మెడల్స్, సర్టిఫికెట్లు సాధించారు. ప్రతిభ చూపిన చిన్నారులకు బుధవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మెడల్స్ అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భవిష్యత్తులో కరాటేలో మరింత ప్రతిభ కనబరిచి తల్లి దండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగబాబు, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

కాలనీ అభివృద్ధికి కృషి చేయాలి

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 19(ఆంధ్రజ్యోతి): సంక్షేమసంఘం సభ్యులు కాలనీల అభివృద్ధికి పనిచేయాలని బీఆర్‌ఎస్ అసెంబ్లీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్‌లోని షిర్డిహిల్స్ కాలనీ నూతన సంక్షేమ సంఘం అధ్యక్షులు, సభ్యులు బుధవారం పేట్‌బషీరాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయనను కలిశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను ఎమ్మెల్యే శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, కాలనీ నూతన అధ్యక్షుడు బీ.మహేందర్, కోశాధికారి కె.వినోద్‌యాదవ్, డివిజన్ అధ్యక్షుడు రుద్ర అశోక్, శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ వేణుయాదవ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.



తడి చెత్త, పొడి చెత్తకు సంబంధించిన బ్యాగ్‌లను చూపుతున్న కమిషనర్

కార్పొరేషన్ అభివృద్ధికి అందరూ కృషి చేయాలి

- తడి, పొడి, హానికరమైన చెత్తలపై అవగాహన సదస్సులో కమిషనర్

నిజాంపేట్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి) : నిజాంపేట్ కార్పొరేషన్‌లో తడి చెత్త, పొడిచెత్త, హానికరమైన చెత్త ఇలా మూడు రకాల చెత్తను సిబ్బంది నిర్లక్ష్యం వహించకుండా సేకరించి, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ సాబేరు అలీ ఆదేశించారు. గ్రామంలో చెత్త సేకరణ, దానికి సంబంధించిన విధి విధానాలపై ఐటీసీ కంపెనీ వారితో కలిసి వార్డు ఆఫీసర్లు, ఎస్ఆర్పీలు, సూపర్‌వైజర్లతో ప్రత్యేక సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తడి చెత్తను ఎరువుగా మార్చడం, పొడి చెత్తను రీసైక్లింగ్ చేయడం, హానికర చెత్తతో విద్యుత్ ఉత్పత్తి వంటి కార్యక్రమాలను పక్కందీగా అమలు చేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా చెత్తను వేరు చేయడం వల్ల కలిగే సానుకూల ప్రభావాలు, ఉపయోగాలపై ఆయన వివరించారు. మూడు లక్షల జనాభా ఉన్న కార్పొరేషన్‌లో ప్రతీ ఇంటికి అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. కార్పొరేషన్‌లో చెత్తను తరలిస్తున్న ఆటోలు ఐదు వందల ఇళ్లను, ట్రాక్టర్ అయితే వెయ్యి నివాసాలను ఎంచుకోవాలని తెలిపారు. అదేవిధంగా చెత్తను డంపింగ్‌యార్డుకు తరలించాల్సిన బాధ్యత కూడా వారిదేనన్నారు. అలాగే డంపింగ్ యార్డ్ వద్ద పొడిచెత్తలో వచ్చే కొన్ని పనికిరాని వస్తువులను వేరు చేసి అక్కడే ఉన్న ఐటీసీ సిబ్బందికి అందజేస్తే, వాటికి మార్కెట్ ధర ప్రకారం అక్కడిక్కడే డబ్బులు చెల్లిస్తారని కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో శానిటేషన్ అధికారి సుకృతారెడ్డి, మేనేజర్ జయరాజ్, శానిటేషన్ సిబ్బంది ఉన్నారు.

ప్రభుత్వ భూముల పరిరక్షణ ఏది?

రెవెన్యూ అధికారులు విఫలం

గాజులరామారం, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ భూములను పరిరక్షించడంలో కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు విఫలం అవుతున్నారు. ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడాల్సిన ప్రభుత్వ భూములు కబ్జాదారుల కబంధ హస్తాల్లో హారతి కర్పూరంలా కరిగిపోతున్నాయి. కోట్ల రూపాయాల విలువ చేసే ఈ భూములను కబ్జాదారులు చెర పడుతుంటే అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. గాజులరామారం డివిజన్‌లోని దేవేందర్‌నగర్‌లోని కట్టమైసమ్మ బస్తీ, కైసర్‌నగర్, రాజన్నబస్తీ, ప్రగతినగర్‌ల్లో ఉన్న ప్రభుత్వ సర్వే నంబరు 342, 329, 329/1, 307ల్లో వందల ఎకరాల ప్రభుత్వ భూమి కనుమరుగై ఇప్పటికే కబ్జా దారుల పేర్ల మీదనే బస్తీలు వెలిసాయి. అధికారులు మారుతూ ఉండటం, కొత్తగా వచ్చిన అధికారులు గతంలో నిర్మించిన నిర్మాణాలు మా హయాంలో నిర్మించలేదని చూస్తూ ఊరుకుండటం, ప్రస్తుతం వచ్చిన అధికారులు ఫిర్యాదులు అందితేనే అక్రమ నిర్మాణాలను కూల్చి వేయడం నిత్యం జరుగుతున్న తంతు.

సీసీ కెమెరాలతో నిఘా..

ప్రభుత్వ భూములను కబ్జా చేసేందుకు ముందుగా చుట్టూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, నిరంతరం నిఘాను ఉంచి ప్రభుత్వ భూములను కబ్జాకు పాల్పడుతున్నారు. కొత్త వ్యక్తి ఎవరైనా ఆ ప్రాంతానికి వస్తే బెదిరింపులకు పాల్పడడమే కాకుండా భౌతిక దాడులకు కూడా పాల్పడుతున్నారు. కైసర్‌నగర్‌లో ఓ కబ్జాదారుడు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి ఇంట్లోనే మానిటర్‌లో చూసుకుంటూ నిఘాను ఏర్పాటు చేశాడు.

కోర్టు ఆర్డర్ ఉంటే..

కబ్జాదారులు తెలివిగా కోర్టు ఆర్డర్ ఉందంటూ ప్రభుత్వ భూముల్లో బోర్డులను ఏర్పాటు చేసి, 80 గజాల నుంచి 120 గజాల వరకు ప్లాట్లుగా విభజించి, విక్రయించి కోట్లు గడిస్తున్నారు. ఫిర్యాదులు అందితేనే వాటిని కూల్చివేసేందుకు అధికారులు వెళుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కూల్చివేతలప్పుడు పోలీసుల సహాయం లేనిదే ఆ ప్రాంతానికి వెళ్లాలంటేనే జంకుతున్నారంటేనే అక్కడి పరిస్థితి ఎలా ఉందో అర్థం అవుతుంది.



ప్రభుత్వ భూమిలో వెలిసిన అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్న రెవెన్యూ అధికారులు (ఫైల్)

కూల్చి వేస్తున్నారు.. వదిలేస్తున్నారు..

ప్రభుత్వ భూమిలో వెలిసిన అక్రమ నిర్మాణాలను కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు ఫిర్యాదులు అందినప్పుడే వాటిని కూల్చి వేస్తూ, అటు తర్వాత వదిలేస్తున్నారు. కబ్జాదారులు ఇచ్చే ముడుపులతో అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. అక్రమ నిర్మాణాలను కూల్చివేతలకు వెళ్లినప్పుడు రాజకీయ నాయకులు ఫోన్‌లతో వారిని ఆపుతున్నారని, గతంలో రెవెన్యూ కార్యాలయంలో పనిచేసిన పలువురు అధికారులు స్థానికుల ముందే వాపోయిన సంఘటనలు ఉన్నాయి. కూల్చివేసిన వెంటనే ఆ భూములకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయకుండా వదిలివేయడంతో మరలా కబ్జాల పర్వం మొదలవుతోంది.

హెచ్‌ఎండీఏ భూమి ఏమైనట్టు?

ఆంధ్రజ్యోతిలో కబ్జాలపై వచ్చిన కథనాలకు స్పందించి గత మేడ్చల్ జిల్లా కలెక్టర్ దేవేందర్‌నగర్‌లో పలు శాఖల అధికారులతో పర్యటించి కబ్జా అయిన 45 ఎకరాల భూమిని హెచ్‌ఎండీఏకు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆ భూమి చుట్టూ హెచ్‌ఎండీఏ, రెవెన్యూ అధికారులు చుట్టూ ప్రహారీని నిర్మించారు. అయినా లెక్క చేయని కబ్జాదారులు ప్రహారీని పడగొట్టి, అక్రమ నిర్మాణాలకు తెర లేపారు. దీంతో అసలు ఈ భూమి హెచ్‌ఎండీఏకు కేటాయించారా? లేదా? అని ప్రజలు సందిగ్ధంలో పడిపోయారు.

కబ్జా చేస్తే కఠిన చర్యలు

ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, కేసులను నమోదు చేస్తాం. ప్రభుత్వ భూములను కబ్జాదారులు విక్రయించినా, తక్కువ ధరకు వస్తుందని కొనుగోలు చేసి మోసపోవద్దు.

- మల్లిఖార్జునరావు, మండల డిప్యూటీ తహశీల్దార్, కుత్బుల్లాపూర్



చెరువు అలుగును పరిశీలిస్తున్న ఇరిగేషన్ డీఈ, ఏఈ, గ్రామస్తులు

చెరువు అలుగు పరిశీలన

దుండిగల్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి) : దుండిగల్ గ్రామంలో చిన్న దామెర చెరువును ఇరిగేషన్ డిప్యూటీ ఇంజనీర్ ఉదయభాస్కర్, అసిస్టెంట్ ఇంజనీర్ స్వప్న బుధవారం గ్రామస్తులతో కలిసి అలుగును పరిశీలించారు. చెరువులో డ్రైనేజీ మురుగు నీరు కలుస్తోందని, దీనివల్ల చెరువులో చేపలు చనిపోయే ప్రమాదం ఉండటంతో చెరువు అలుగును తొలగించి నీరు వెళ్లేవిధంగా చేశారు. ఈ విషయాన్ని స్థానికుల ద్వారా తెలుసుకున్న ఇరిగేషన్ అధికారులు చెరువును సందర్శించి, ముదిరాజ్ సంఘ సభ్యులను కూడా పిలిపించి, చెరువు అలుగు తీయడం పద్ధతి కాదని, మరోసారి ఇలాంటి చర్యలు చేపట్టవద్దని సూచించారు. చెరువులోకి డ్రైనేజీ నీరు రాకుండా ఏర్పాటు చేయడానికి సంబంధించిన ప్రతిపాదనను ఉన్నతాధికారులకు పంపించి, మురుగు నీరు రాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. చెరువును సందర్శించిన సమయంలో మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు కావలి గణేష్, మాజీ కౌన్సిలర్ గోపాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ బండారు మహేష్, మాజీ వార్డు సభ్యులు పిట్టల సత్యనారాయణ, ఇరిగేషన్ సిబ్బంది ఉన్నారు.



వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్న నాయకులు

బడ్జెట్‌కు వ్యతిరేకంగా వామపక్షాల నిరసన

షాపూర్‌నగర్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను నిరసిస్తూ సీపీఐ, సీపీఎం పార్టీల ఆధ్వర్యంలో షాపూర్‌నగర్ రైతుబజార్ వద్ద బుధవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెట్టుబడిదారులకు లాభాలు చేకూర్చి పేద, మధ్యతరగతి ప్రజలను లూఠీ చేయడమే బడ్జెట్ అని మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్, సీపీఐ మండల కార్యదర్శి ఉమామహేష్‌లు అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు దేవదానం, అంజయ్య, కరుణాకర్, శ్రీను, స్వాతి, సీపీఐ నాయకులు స్వామి, నరసింహారెడ్డి, జార్జి, సీపీఐఎల్ ఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు వి. ప్రవీణ్, వెంకన్నలు పాల్గొన్నారు.



మల్లయ్యను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

విద్యార్థులకు బహుమతులు అందజేత

జీడిమెట్ల, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి) : జగద్గిరిగుట్టలోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఉచితంగా చేతి రాత శిక్షణను గతవారం రోజులుగా చేతిరాత నిపుణులు వంపు మల్లయ్య నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చేతిరాత పోటీలను నిర్వహించారు. ప్రతిభ చాటిన అంశుకుమారికి ప్రథమ బహుమతి, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రీతిరిజ్వాన్‌కు బహుమతులను అందజేశారు. అనంతరం శిక్షణనిచ్చిన జితేందర్ హ్యాండ్ రైటింగ్ అకాడమీ వంపు మల్లయ్యను ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్ మెమెంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్ రైటింగ్ ట్రైనర్లు రజిత, రాంబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌పై హత్యాయత్నం కేసులో ఇద్దరికి జైలుశిక్ష

పంజాగుట్ట, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో ఉన్న పోలీస్ కానిస్టేబుల్‌పై హత్యాయత్నంకు పాల్పడిన ఘటనలో ఇద్దరు మహిళలకు మూడు సంవత్సరాల జైలు శిక్ష, వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ న్యాయస్థానం బుధవారం తీర్పునిచ్చింది. పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్ శోభన్ తెలిపిన వివరాల మేరకు.. 2017లో కానిస్టేబుల్ కిషోర్ పంజాగుట్ట పీఎస్‌లో విధులు నిర్వహిస్తున్న సమయంలో రాజేంద్రనగర్ అక్బర్ కాలనీకి చెందిన పర్వీన్ బేగం, షాహీన్ బేగం అతనిపై హత్యాయత్నంకు పాల్పడ్డారు. కానిస్టేబుల్ కిషోర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేశారు. నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ఈ మేరకు తీర్పు వెలువరించారు.

డ్రైనేజీ లీకేజీ..

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారం సర్కిల్ చింతల్ డివిజన్ పరిధిలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా మారింది. మ్యాన్‌హోల్ నుంచి లీకేజీలు అవుతుండటం, అధికారులు తూతు మంత్రంగా మరమ్మతులు చేసి వెళ్లిపోవడం పరిపాటిగా మారిందని, శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు. ప్రధానంగా డివిజన్ పరిధిలో చంద్రానగర్ రోడ్డు నంబరు-2 మాజీ మున్సిపల్ చైర్మన్ లింగంగౌడ్ ఇంటి సమీపంలో, భగత్‌సింగ్‌నగర్ ప్రభుత్వ పాఠశాల వద్ద ఈ సమస్య నిత్యకృత్యమైంది. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పెడచెవిన పెడుతున్నారని ఆయా కాలనీల వాసులు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులైనా స్పందించి ఈ సమస్యలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



చంద్రనగర్‌లో రోడ్డుపై పారుతున్న మురుగు



భగత్‌సింగ్‌నగర్‌లో స్కూల్ ఎదురుగా బురద గుంతగా మారిన దృశ్యం

కుటుంబ కలహాలు భరించలేక

వ్యక్తి ఆత్మహత్య

చాదర్‌ఘాట్, ఫిబ్రవరి 19(ఆంధ్రజ్యోతి): కలహాలు భరించలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చాదర్‌ఘాట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. చాదర్‌ఘాట్ ఎస్ఐ భరత్ తెలిపిన వివరాల ప్రకారం ఓల్డ్‌మలక్‌పేట వాహేద్‌నగర్ నివాసి సయ్యద్ ఆజం (43) రోజువారి కూలి. ఇతనికి భార్య, నలుగురు పిల్లలున్నారు. ప్రతిరోజూ ఇంట్లో ఏదో విషయంలో గొడవ జరుగుతూనే ఉంటుంది. ఈ నేపథ్యంలోనే మనస్తాపం చెందిన ఆజం మంగళవారం రాత్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకుని ఆత్యహత్య చేసుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు చాదర్‌ఘాట్ పోలీసులకు సమాచారమివ్వడంతో వారు వచ్చి మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కేసును చాదర్‌ఘాట్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



ఉరివేసుకున్న సయ్యద్ ఆజం

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



అయాన్‌ఖాన్ (ఫైల్)

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి చెందాడు. పేట్‌బషీరాబాద్ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మహారాష్ట్రకు చెందిన నజీర్ పటాన్ కుటుంబ సభ్యులతో బతుకుదెరువు కోసం వలస వచ్చి అంబర్‌పేటలో నివాసం ఉంటున్నారు. ఇతని కుమారుడు అయాన్‌ఖాన్(22) ప్లంబర్‌గా పనిచేస్తుంటాడు. గత రెండు రోజుల నుంచి జీడిమెట్లలోని ఉడ్స్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న భవనంలో ప్లంబింగ్ పని చేస్తున్నాడు. బుధవారం భవనం కింది అంతస్తు నుంచి 4వ అంతస్తులో పని చేసేందుకు కింది నుంచి డ్రిల్లింగ్ మిషన్ కనెక్షన్ ఇచ్చి పని చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందాడు. భవన సూపర్‌వైజర్ మోసిన్‌ఖాన్ ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా అయాన్‌ఖాన్‌తో పని చేయించడంతోనే మృతి చెందాడని పేట్‌బషీరాబాద్ పోలీసులకు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసునమోదు చేసుకున్న పోలీసులు పోస్టుమార్టమ్ నిమిత్తం మృత దేహాన్ని గాంధీకి తరలించారు.



పోలీస్‌స్టేషన్‌లో విలేకరులకు వినతి పత్రాన్ని చూపుతున్న శెట్టిబలిజ సంఘం సభ్యులు

అసభ్యకర పోస్టులు పెట్టిన వ్యక్తిపై ఫిర్యాదు

జీడిమెట్ల, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి) : రెండు రోజుల నుంచి శెట్టిబలిజ మహిళపై అసభ్యకర పోస్టులు పెడతూ, శెట్టిబలిజ జాతిని కించపరిచే విధంగా వీడియోలు పోస్టు చేసిన కోళ్లబత్తుల శివపై జీడిమెట్ల పోలీస్‌స్టేషన్‌లో తెలంగాణ శెట్టిబలిజ సంక్షేమ సంఘం సభ్యు లు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు గుర్తుల మీరా కుమార్ మాట్లాడుతూ శెట్టిబలిజలపై అవమానకరంగా సోషల్ మీడియాలో పోస్టులు పెడితే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, లక్ష్మీనారాయణ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

THE EENADU CO-OPERATIVE URBAN BANK LIMITED
Head Office: 2-57/4/EBANK, AK Plaza, 1st Floor, Chandanagar, Hyderabad-500 050

NOTICE

The Bank has made several efforts, including personal contact and courier services to update the KYC (Know Your Customer) details of its shareholders. However, many share holders are yet to furnish/update the full KYC details.

In view of the above, the Board of Directors, in its meeting held on 12.02.2025, has resolved to issue public notice informing all shareholders that the KYC details must be updated within the next 15 days, failing which their names will be placed before the General Body Meeting for removal from the list of shareholders.

The names of the shareholders whose KYC details are not fully updated/furnished, as per the bank's records, are placed on the Bank's website at www.eenadubankltd.com.

Shareholders are requested to update their KYC details by contacting the General Manager (Administration) at the Bank's Head Office or via the following phone numbers:

Phone Nos: 9100914878/8897487714

Date: 19.02.2025 Sd/ MANAGING DIRECTOR

ఆంధ్రజ్యోతి | ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి | పున్నారావు: 9985921366